ముగిసిన గ్రంథాలయాల వేసవి శిక్షణా శిబిరాలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి... సంతబొమ్మాళి మండల పరిధి లోని నౌపడ, సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయాల్లో శుక్రవారం వేసవి విజ్ఞాన శిబిరాలు ముగింపు కార్యక్రమం జరిగింది. సంతబొమ్మాళి లో జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ చిన్నవాడు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. నౌపడ గ్రంథాలయంలో ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి వైద్యాధికారిణి పి. మాధవి లత పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో నౌపడ, సంతబొమ్మాళి గ్రంథాలయ అధికారులు బి రూపవతి, కె రామకృష్ణ, సంతబొమ్మాళి ఎంపి మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావు దితరులు పాల్గొన్నారు.

ప్రజాతీర్పును శిరసావహిస్తాను : మాజీ మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస : 2024 సార్వత్రిక ఎన్నికల్లో తనకు ఇచ్చిన ప్రజా తీర్పును శిరసావహిస్తానని, ఈనెల 12న రాష్ట్రంలో కొలువు తీరనున్న కొత్త ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు శుభాకాంక్షలు తెలుసుతున్నానని రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శుక్రవారం ప్రగతి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాము ఓటమికి కుంగిపోకుండా, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు ఉంటామని, ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని, కానీ విలువలు మాత్రం శాశ్వతమని అన్నారు. ఎప్పటిలాగే ప్రజలతోనే ప్రజల మధ్యే ఉంటానని, తన రాజకీయ ప్రత్యర్థి గౌతు శిరీషా పలాస ఎమ్మెల్యేగా విజయం సాధించినందుకు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఎన్నికల్లో తన కోసం కష్టపడిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని, అధికారంలో లేకపోయినా, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. పలాస నియోజకవర్గంలో తాము ఐదేళ్లల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే గౌతు శిరీషా ముందుకు తీసుకుపోవాలని కోరారు. వైసీపీ ప్రభుత్వ కాలంలో కాశీబుగ్గ రైల్వే ఫ్లై ఓవర్ వంతెన పనులు రైతాంగ ప్రయోజనాల కోసం ఉద్దేశించి ఆఫ్‌షోర్ ప్రాజెక్టు పనులు శరవేగంగా ముందుకు సాగాయని, ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం వాటిని పూర్తిచేసి ప్రజలకు అంకితంచేస్తే స్వాగతిస్తామన్నారు. మాజీ సి.ఎం జగన్మోహనరెడ్డి అండదండలతో పలాస నియోజకవర్గానికి వందలాది కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చామని గుర్తు చేశారు. పలాస నియోజకవర్గ అభివృద్ధిలో ప్రభుత్వాధికారులు పూర్తిగా సహకరించారని, విధి నిర్వహణలో ఎవరినైనా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కానీ ఇబ్బంది పెట్టి ఉంటే అన్యధా భావించవద్దని కోరారు. తాను ఏం చేసినా ప్రజల సంక్షేమం కోసం, వారి ప్రయోజనాల కోసమే చేశానని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధిలో అవసరమైతే కొత్త ఎమ్మెల్యేకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యకర్తలు, ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తన పదవీ కాలంలో ఎక్కువ సమయం ప్రజలతోనే గడిపాలనని, కుటుంబాలనికి కూడా సమయం కేటాయించలేకపోయానని అన్నారు. ప్రజలకు ఐదేళ్ల పాటు సేవ చేసే అవకాశం కలిగించిన నియోజకవర్గ ప్రజలకు, రాజకీయ భవిష్యత్ కల్పించిన మాజీ సి.ఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

విధ్వంసం సరికాదు: తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన తరువాత నాయకులకు కోసం ఉంటే తనపై చూపించాలని, విధ్వంసాలకు పాల్పడం సరికాదని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ, కిడ్నీ రోగుల అర్తనాధాలు విని పలాసలో 200 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశామని, దానికి వైఎస్ఆర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా నామకరణం చేసి ప్రారంభించామన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది నాయకులు శిలాఫలకంపై వైఎస్ఆర్ ఫోటోతో కూడిన ప్రోటోకాల్ పేర్లు గల ఫలకాన్ని ధ్వంసం చేయడం దురదృష్టకరమన్నారు. అధికారంలోకి వచ్చి మూడు రోజులు కూడా నిండకుండా ప్రమాణస్వీకారం చేయకుండానే పలాసకు చెందిన ఇద్దరు వైశ్యులు ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారిని బెధిరింపులకు పాల్పడ్డారని, అలాగే సామాజిక మాధ్యమంలో అనుచిత వ్యాఖ్యాలు చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యే శిరీషాకు ప్రజలు ఒక మంచి అవకాశం ఇచ్చారని, దానిని ఆమె సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చదువుతోపాటు ఆటపాటలలో సైతం ముందుండాలి : ఎంఈఓ దేవేందర్‌రావు

విశాలాంధ్ర-మెళియాపుట్టి: విద్యార్థులు విద్యతోపాటు ఆటపాటలలో సైతం ముందుండాలని మండల విద్యాశాఖ అధికారి ఎస్.దేవేందర్‌రావు అన్నారు. సమ్మర్ క్యాంప్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో ఆశాఖధికారిని అనురాధ ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణా తరగతులలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న గ్రంథాలయాల ద్వారా జ్ఞానాన్ని మరింతగా పెంపొందించుకోవచ్చునని ఆ దశగా విద్యార్థులు, యువత గ్రంథాలయాలన్ని సద్వినియోగ పర్చుకోవాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించేందుకు అనేక అంశాలపై అవగాహన కల్పించారు. వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ తదితర ఆటల పోటీలు నిర్వహించారు. క్యారమ్స్ విభాగంలో ఎల్. నిఖిల్, ఎస్. నవీన్ దత్త, ఎల్.అఖిల్ తేజ, పి.అనిరుద్, ఈ.కుమార్, యు.నానిలకు, వ్యాసరచనలో రవ్వల హేమలత, కరిమిల్లి రేష్మ, రాజాన ఇంద్రజ, యు.నానిలకు డ్రాయింగ్ విభాగంలో ఎస్.వైష్ణవి, ఎస్.నిత్యశ్రీ, యు.నాని, బి.భవాని, వనితలకు, మ్యూజికల్ చైర్ విభాగంలో ఎస్.లక్ష్మి, యు.నాని, ఎల్.పూజిత, లెమన్ స్పూన్లో ఎస్.అలేఖ్య, బి.నవ్యశ్రీ, జె. సౌఖ్యతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు నలంద పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ జె జె ఎస్ ప్రతాప్, స్థానిక మహిళా పోలీస్ ఎస్.భారతి, ప్రియాంక, మణికంత, సంతు, గోపి, ధనుంజయతో పాటు పలువురు పాఠకులు, హెల్పర్ హేమలత, విద్యార్థులు, పిల్లలు తదితరులు ఉన్నారు.

ప్రియుడు మోజులో పడి ఇద్దరు చిన్నారులతో మహిళ పరార్

- పోలీసులకు ఫిర్యాదు చేసినా... మీడియాకు సమాచారం ఇచ్చిన పిల్లలను చంపేస్తామంటూ బెదిరింపు
- మీడియాని ఆశ్రయించిన బాధిత కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర-గార : మండలం పేర్లవానిపేటకు చెందిన పేర్ల చైతన్యతో నరసయ్యమ్మ వేణు 2011లో వివాహం జరిగింది. వృత్తిరిత్యా పేర్ల చైతన్య మత్స్యకారుడు కావడంతో సుదీర్ఘకాలం పాటు సీమెన్‌గా ఇతర ప్రాంతాల్లో పని చేస్తున్నారు. వీరికి రోహిత్ దినేష్ ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా ఇటీవల కాలంలో చైతన్య భార్య నరసయ్యమ్మ వేణు ఒక వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ క్రమంలోనే ఇటీవల తన ఇద్దరు పిల్లల్ని తీసుకొని ప్రియుడు మోజులో పడి పేర్లవానిపేట ఇంటి నుండి బయటకు వెళ్లిపోయింది. ఈ క్రమంలోనే బాధిత కుటుంబ సభ్యులు నరసయ్యమ్మ కోసం వెతుకులాట చేసి ఆమదాలవలస ఓ ప్రైవేటు లాడ్జిలో వీరిని పట్టుకున్నారు. ఈ విషయమై స్థానిక గార పోలీస్ స్టేషన్ సైతం ఫిర్యాదు ఇచ్చామని బాధ్యత కుటుంబ సభ్యులు మీడియాకు వివరించారు. గాని పోలీసులకి ఫిర్యాదు చేసినా, మీడియాకు సమాచారం ఇచ్చినా ఇద్దరు పిల్లలకు హత మారుస్తానని నరసయ్యమ్మ ఇటీవల హెచ్చరించిందని దీని కారణంగానే ఇద్దరు పిల్లలకు

ప్రాణహాని ఉందని బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. నా తమ్ముడు చైతన్యకు ఈ విషయమై పేర్ల చైతన్య సోదరి మీడియాకు వివరించి, ఇద్దరు పిల్లలను కుటుంబ సభ్యులకు అప్పగించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

జీడి పరిశ్రమలను ఆదుకోవాలి

విశాలాంధ్ర-పలాస : జీడి పరిశ్రమలు ప్రమాదకర పరిస్థితులలో ఉన్నాయని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ జీడిపప్పు తయారీదారుల సంఘం అధ్యక్షులు ఎం.ఫణిరాఘవులు కోరారు. శుక్రవారం పలాస టిడిపి కార్యాలయంలో నూతనంగా ఎమ్మెల్యేగా గెలుపొందిన గౌతు శిరీషకు మర్యాదపూర్వకంగా కలిశారు. జీడి పరిశ్రమలకు సంభందించిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ముందుగా ఆమెకు దుశ్శాలు కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల్లో సుమారు 300 జీడి పరిశ్రమలు ఉన్నాయని వాటిలో లక్ష మంది కార్మికులు ఉపాది పొందుతున్నారని అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో జీడి పరిశ్రమలు సవాళ్ళు ఎదుర్కొంటుందని, సాంకేతిక మద్దతు, మౌళిక సదుపాయాలు ఇతరత్రా లేకపోవడం వల్ల పరిశ్రమలు మూతపడే పరిస్థితికి దాపురిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి జీడిపరిశ్రమలను ఆదుకోవాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందిచిన ఎమ్మెల్యే శిరీష పరిశ్రమలకు తమ వంతు సహకారం అందించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వాడ క్యాష్యు

అసోషియస్ అధ్యక్షులు మల్లా రామేశ్వరరావు, ఉపాధ్యక్షులు మల్లా కాంతారావు, సిహెచ్ శ్రీనివాసరావు, కుసుమంచి సుబ్బరాయుడు, పత్తి ముత్తుకుమరన్, టంకాల రవిశంకరుప్తా, శాసనపురి రమేష్, మల్లా శ్రీనివాసరావు, శాసనపురి మురళి, తంగుడు హరిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపై ప్రక్షాళన చేయనున్న కొత్త ప్రభుత్వం

- గుబులు చెందుతున్న అధికారులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: గత ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్ర మాలపై జరిగిన అవినీతి అక్రమాలకు ను కొత్త ప్రభుత్వం ప్రక్షాళన చేయను న్నట్లు ఎన్నుకోబడ్డ నేతలు ప్రకటించడంతో అవినీతి చేసే అధికారుల గుండెల్లో రైళ్ల పరిగెడుతున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాల్లో గతం లో జరిగిన తప్పులను సమీక్షించుకుంటూ వాటిని ఏ రకంగా మాఫీ చేయాలో అధికారులు సమావేశంలో పడ్డారు. గత ప్రభుత్వంలో పార్టీ ఏజెంట్లుగా వ్యవహరించారన్న ఆరో పణలు కొంతమందిపై ఉన్నాయి.కొత్త ప్రభుత్వం విభాగాల వారీగా ప్రక్షాళన చేపట్టనున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరగడంతో అధికారులు ఆయా నేత లు వద్దకు వెళ్లి తమ గోదు వెళ్లబు చ్చుతున్నట్లు తెలిసింది. నేతల ఒత్తి డితో తప్పు చేసినందుకు తమను మీరే కాపాడాలంటూ మొర పెట్టు కు న్నట్లు ఆ వర్గాల్లో చర్చ జరుగు తుం ది. ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు, అభివృద్ధి కార్య క్రమాలు, మరమ్మతులు పేరున అధిక మొత్తంలో ఖర్చు చేసినట్లు తెలుసు కున్న ప్రస్తుత అధికారపక్ష శ్రేణులు తమ నేత వద్ద వివరించినట్లు తెలి సింది. ముఖ్యంగా పట్టణంలోని ఇంజనీరింగ్ విభాగంలో జనరల్ ఫండ్ ను ఇష్టారీతిన ఖర్చు చేశారని దీనిపై విచారణ చేపడుతామని తెలి యడంతో అధికారుల గుండెల్లో

గు బులు రేగుతుంది.అధికారులు రాజ కీయ నాయకుల కోసం పని చేయకూ డదు వ్యవస్థల మెరుగు కోసం కృషి చేయాల్సి ఉన్నప్పటికీ కొంతమంది మౌఖిక ఆదేశాలతో తాగునీటి పైపు లు, మోటార్ల మరమ్మత్తులు పేరున జనరల్ ఫండ్ నిధులను అధిక మొ త్తంలో ఖర్చు చేసినట్లు కార్యాలయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. న్యాయపరమైన అడ్డంకులను అధి గమించి చట్టానికి లోబడి పనులు చేయవలసి ఉన్నప్పటికీ కొంతమంది ఒత్తిడి కారణంగా దొంగ బిల్లులు పెట్టి అధిక మొత్తంలో వసూలు చేసినట్లు గుర్తించారు. అలాగే మండలాల్లో నాడు నేడు పనులు, ఇరిగేషన్ పను లు, పలు అభివృద్ధి కార్య క్రమాలపై సమీక్ష చేసి చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది. ముఖ్యంగా ఉపాధి హామీ నిధులతో నిర్మించిన ఆర్ బి కే, సచి వాలయాలు, వెల్నెస్ సెంట్రల్ వంటివి పూర్తికాకుండానే బిల్లులు చెల్లించిన వాటిని, అలాగే పనులు పూర్తయిన బిల్లులు చెల్లించని వాటిని పరిశీలన చేసి అటువంటి అధికారులపై చర్య లు చేపట్టాలని కొత్త ప్రభుత్వం లోని నేతలు నిర్ణయించినట్లు తెలిసింది. పాఠశాలల అభివృద్ధి పనుల్లో జరిగిన అక్రమ నిర్మాణాల పైన ప్రక్షాళన చే యనున్నారు. అలాగే జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థలో మండల మహిళా సమైక్యల ఆధ్వర్యంలో కొంతమంది సీసీలు, వివో ఏలు అక్రమాలకు పా ల్పడ్డారని, ఏ పీఎంల మౌఖిక ఆదేశా లతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో డ్వా క్రా సంఘాల మహిళలకు అప్పటి అధికార పార్టీకి ప్రచారం చేశారన్న సంఘటనలు ఎలక్షన్ కమిషన్ దృష్టికి టిడిపి నాయకులు తీసుకు వెళ్లారు. అటువంటి వారిపైన ప్రక్షా ళన చేయనున్నట్లు తెలిసింది. నేతల మౌఖిక ఆదేశాలకు పరిశీలన చేయా లి కానీ పనిలో అధికారులు అత్యు త్సాహం చూపించాలని విమర్శలు ఉన్నాయి.అక్రమాలు జరిగినచోట వాటిని మాఫీ చేసేందుకు దిగువ సిబ్బందిపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలి సింది.పక్షపాతంగా వ్యవహరించి వ్యవస్థ లకు తూట్లు పొడిచే అధి కారుల గుండెల్లో మాత్రం గుబులు మొదలైందనే చెప్పాలి. పెద్దలు చేసే తప్పిదాలు చిరు ఉద్యోగులపై నెట్టేం దుకు అధికారులు వ్యూహం పన్ను తున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైన ప్పటికీ తప్పు చేసే అధికారులపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవలసి ఉంది.

ఏకగ్రీవంగా ఏఎఫ్‌కేకే సంఘం కార్యవర్గం

విశాలాంధ్ర-పొందూరు : జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు గాంచిన పొందూరు ఖాదీపరిశ్రమ రంగానికి అభివృద్ధికి తోడ్పుతున్న ఏ ఎఫ్ కే కే సంఘంనూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో అధ్యక్ష, కార్యదర్శులు గా పనిచేసిన గుంటుకు కామేశ్వరప్రసాద్, దండా వెంకటరమణలు మరోసారి ఎన్నిక య్యారు. ఏకగ్రీవంగా జరిగిన కార్యవర్గం ఎన్నికలలో అధ్యక్షునిగా గుంటుకు కామేశ్వరప్ర సాద్, ఉపాధ్యక్షునిగా కొడమటి కొండలరావు, కార్యదర్శిగా మరోసారి దండ్రా వెంకటరమణ. కోశాదికారిగా ఉరిటి వెంకట సత్యనారాయణ. సభ్యులుగా ఎం. శ్రీనివాసరావు, డి. శ్యామసుం దరరావు, వి. నరేష్, పి. బాలాజీ. కె. రమేష్ ఐ. తవిటమ్మ. సీహెచ్ ప్రమీల ఎన్నికయ్యా రు. ఖాదీసంస్థ

అభివృద్ధికి వడుకు. నేత కార్మికుల అభివృద్ధికి కృషి చేస్తామని అధ్యక్షులు కామేశ్వరప్రసాద్, కార్యదర్శి వెంకటరమణ తెలిపారు.

ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర-మందస: మే నెల 15తేదీ నుంచి జూన్ 7వ తేదీ వరకు మందస శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరం శుక్రవారంతో ముగిసింది. గ్రంథాలయ అధికారి జె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు, నీతి కథలు బోధించడం, డ్రాయింగ్, పుస్తక పఠనం అంశాలపై శిక్షణ కల్పించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు పంచాయతీ ఇన్‌చార్జీ ఈ.వో బి.నవీన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది లక్ష్మీనారాయణ, కమలాకర్, ప్రకాష్, లక్ష్మమ్మలు పాల్గొన్నారు.

శ్రీశయనుల సంక్షేమానికి కృషి చేస్తా

ఎమ్మెల్యే గొండు శంకర్ హామీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: కూటమి అభ్యర్థి గొండు శంకర్ ఘన విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అరసవల్లి శ్రీశయన సంఘ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను గురువారం నిర్వహించారు. శ్రీశయన సంఘ నాయకులు రాయిపల్లి అర్జున్ బృందం ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు శాసనసభ్యులు గొండు శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి విజయానందాన్ని శ్రీశయన సామాజిక వర్గంతో పంచుకున్నారు. అనంతరం సంఘ నేతలు గొండు శంకర్‌ను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో తనకు రికార్డు స్థాయి మెజారిటీ రావడానికి శ్రీశయన సామజికవర్గం కూడా భాగస్వామ్యమైందని అన్నారు. తన విజయానికి సహకారం అందించిన వారికి అండగా ఉంటానని, వారి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

ట్రిబుల్ ఐటీ అభివృద్ధికి సహకరించాలి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: శ్రీకాకుళం శాసనసభ్యునిగా నూతనంగా ఎన్నికైన గోండు శంకరును రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్‌జియుకెటి) శ్రీకాకుళం క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కెవిజిడి బాలాజీ, ఏవో మునీ రామకృష్ణ శుక్రవారం కలిసి అభినందించారు. ట్రిపుల్ ఐటి అభివృద్ధికి సహకరించాలని కోరారు. అక్కడ మీకు డీన్ కొర్ల మోహన్‌కృష్ణ చౌదరి ఎఫ్‌ఓ అసిర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తెప్ప బోల్తాపడి మత్స్యకారుని మృతి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మండలంలోని మత్స్యలేశం గ్రామానికి చెందిన మూగి ఎర్రయ్య (59) చేపల వేటకు వెళ్లి తెప్ప బోల్తా పడిన సంఘటనలో శుక్రవారం మృతిచెందాడు. పోలీసులు స్థానికుల కథనం ప్రకారం ఎర్రయ్య ఇదే గ్రామానికి చెందిన గుంటు కొండయ్య మూగి రాజపడుతో కలిసి శుక్రవారం సముద్రంపై తెప్పపై చేపలు వేటకు వెళ్లారు వేట ముగించుకుని తిరిగి ఒడ్డుకు చేరే క్రమంలో అలల తాకిడికి తెప్ప బోల్తా పడింది. ఈ సంఘటనలో ముగ్గురు వ్యక్తులు సముద్రపు నీటిలో పడగా ఇందులో కొండయ్య రాజప్పుడు వెంటనే తీరుకుని తిప్పను అందుకోగా ఎర్రి మాత్రం గాయపడి నీటిని అధికంగా తాగేసి ఒడ్డుకు చేరేసరికి మృతి చెందాడు మృతుని భార్య కాములమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇచ్చారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి తరలించారు. మృతునికి భార్యతో పాటు నలుగురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు.

జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వని ప్రజలు

- తక్షణమే 11 మంది రాజీనామా చేసి వైసీపీ కార్యాలయాలను మూసివేయాలి
- అభివృద్ధి ఏమిటో టీడీపీ చేసి చూపుతుంది
- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రాష్ట్రాన్ని, ప్రజలను అడ్డంగా దోచుకున్న జగనకు ప్రజలు ప్రతిపక్ష హెూదా కూడా లేకుండా తీర్పునిచ్చారని, తక్షణమే వైసీపీ ఎంఎల్ఎలుగా గెలిచిన 11 మంది రాజీనామా చేసి వైసీపీ కార్యాలయాలను మూసివేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, టీడీపీ సీనియర్ నాయకులు బోయిన గోవిందరాజులు అన్నారు. శుక్రవారం ఆయన స్వగృహంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షనాయుకులపై, ప్రశ్నించే ప్రజలపై అక్రమ కేసులు పెట్టి రాష్ట్రాన్ని తాకట్టుపెట్టారన్నారు. భారతదేశంలో ఉన్న రాజకీయ నాయకులకు ఆంధ్రప్రదేశ్ ఎన్నికల తీర్పు గుణపాఠం కావాలని, 2019లో 175 స్థానాలకు గాను వైసీపీకి 151 స్థానాలను గెలిపించిన ప్రజలు.. నియంతలాగా పరిపాలించిన జగన్‌కు గుణపాఠం చెప్పారన్నారు. 3 రాజధానులని మూడు ముక్కలాట ఆడించిన ఘనుడిని ఇంటికి సాగనంపారన్నారు. రాష్ట్రానికి అవసరమైన పోలవరం, విశాఖ రైల్వేజోన్, కడప స్టీల్‌ప్లాంటు, ఈ రాష్ట్రానికి సంపద సృష్టించే అమరావతి ఎంతో మంది కన్నీటికి కారణమయ్యారన్నారు. టెక్కలి అసెంబ్లీకి, శ్రీకాకుళం పార్లమెంట్‌కు పోటీచేసిన కింజరాపు అచ్చెన్నాయుడు, కింజరాపు రామ్మోహన్‌నాయుడులను అఖండ విజయంతో గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాతోపాటు టెక్కలి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడుపుతారని, అభివృద్ధి ఏమిటో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు చూపుతారని ఆయన తెలిపారు. కాగా కోటబొమ్మాళి గ్రామానికి చెందిన పలువురు గోవిందరాజులకు కలిసి అభినందనలలు తెలిపి ఘనంగా సత్కరించారు.

ఆలయాలు అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-అరసవల్లి: ప్రసిద్ధి గాంచిన అరసవల్లి, శ్రీకూర్మం ఆలయాలను ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. శాసనసభ్యునిగా విజయం సాధించిన అనంతరం తొలిసారిగా అరసవల్లిలోని శ్రీసూర్యనారాయణస్వామి వారిని ఆయన గురువారం దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ మర్యాదలతో ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ స్వాగతం పలికారు. శ్రీ సూర్యనారాయణ స్వామివారి దర్శనానంతరం ఆలయ అనివెట్టి మండపంలో స్వామివారి వేదాశీర్వచనలను, స్వామివారి ప్రసాదాన్ని ఆలయ అర్చకులు ఆయనకు అందజేసారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలను, ఇంద్రపుష్కరిణిని ఎమ్మెల్యే శంకర్ పరిశీలించి అభివృద్ధి పనుల గురించి ఆలయ సిబ్బంది, ప్రధాన అర్చకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయం, శ్రీకూర్మంలోని కుర్మానాథాలయం తన నియోజకవర్గంలో ఉండడం అదృష్టమన్నారు. ఈ రెండు ఆలయా లను ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అరసవల్లి మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఇంద్రపుష్కరిణి అభివృద్ధి పనులు వేగవంతం చేసి వచ్చే ఏడాది రాథాసప్తమికి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు వున్నారు.

లయన్ డా॥ఎం.కె.మిశ్రోకు ప్రకృతి వారసత్వ సంపద రక్షణ అవార్డు

విశాలాంధ్ర-ఎల్ఎన్‌పేట : లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్,దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయుకుడు,సక్షం జిల్లా కన్వీనర్,సీఫ్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్,మానవతా సేవా అర్గనైజేషన్ జిల్లా మెంబర్ సామాజికవేత్త,ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లయన్ డా॥ఎం.కె మిశ్రో పర్యావరణ పరిరక్షణ కోసం విశేషమైన కృషి చేస్తుండటం పట్ల వర్తీవెల్‌నెస్ ఫౌండేషన్ ట్రస్ట్ వారు అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం జూన్5 సందర్భంగా ప్రకృతి వారసత్వ సంపద రక్షణ అవార్డును ఇచ్చారు. డా॥మిశ్రో ఈఅవార్డును రావడం పట్ల లయన్స్‌క్లబ్ ప్రతి నిధులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్నేహితులు, శ్రేయెభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

80 అడుగుల రోడ్‌లో మొక్కలు నాటిన జనసేన నాయకులు, ప్రముఖ వైద్యులు దానేటి శ్రీధర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జనసేన నాయకులు, ప్రముఖ వైద్యులు దానేటి శ్రీధర్ పిలుపునిచ్చారు. నగరంలోని 80 అడుగుల రోడ్డులో వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డా. శ్రీధర్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఎంతో పాటు పడ్డారని తెలిపారు. జనసేన పార్టీ ఆశయ సాధనలో భాగంగా శ్రీకాకుళం నగరాన్ని గ్రీనరీగా మార్చాలన్నదే లక్ష్యమని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, ఇంజనీరింగ్ విద్యార్థులు గోపాల్, మోహన్, తరుణ్, రాజేష్, మణికంత, సాయి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాల విత్తనాల కిట్లు తయారీ

విశాలాంధ్ర-సోంపేట : మండలం వలాసపురం గ్రామంలో మండల మహిళా సమాఖ్య ఎపీఎం రమణమ్మ నవధాన్యాల విత్తనాల కిట్లును తయారు చేశారు. రానున్న ఖరీఫ్ సీజన్‌కు తొలకరి వర్షాలకు ముందుగా రైతులు నవధాన్యాలు సాగు చేయడం ద్వారా భూమికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. రైతుల వద్ద అందుబాటులో ఉన్న విత్తనాలు సేకరించి మిగతా విత్తనాలు కొనుగోలు చేసి విత్తనాల కిట్లును తయారు చేసినట్లు చెప్పారు. వరి పంటకు ముందుగా పొలాల్లో అయితే ఎకరాకు 12 కిలోలు, జీడి మామిడి, కొబ్బరి తోటల్లో అయితే ఎకరాకు 6 కేజీల విత్తనాలు చల్లుకోవాలని తెలిపారు. దీని ద్వారా నేలలో సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయని, మొక్కలకు అవసరమైన సూక్ష్మ స్థూల పోషకాలు అందుతాయని అన్నారు. మండల సమాఖ్య ద్వారా లోన్ తీసుకుని నవధాన్య కిట&ఉలను తయారు చేయడం జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు ఎం.ఎ.కుమారి, ఎపిఎం రమణమ్మ, ఎఫ్‌పిఓ, గ్రామ వీఓఎలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వేసవి వినోదం



విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: నగరంలో గల యూటీఎఫ్ భవన్ లో విద్యార్థులకు వేసవి వినోదం కార్యక్రమం క్రియేటివ్ చిల్డ్రన్ క్లబ్‌లి ఆధ్వర్యంలో మే 27 నుండి జూన్ 3 వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సీసీసీ కన్వీనర్ సీహెచ్. కృష్ణారావు ఆధ్వర్యంలో జరుగగా జన విజ్ఞాన వేదిక జెవీవీ ఏపీ జిల్లా నాయకులు కొత్తకోట అప్పారావు, వీఎస్ కుమార్, పేడాడ వేదవతిలు కార్యక్రమంలో పాల్గొని సహకరించారు.

ఎమ్మెల్యే అశోక్‌కు అభినందనలు వెల్లువ

విశాలాంధ్ర-కవిటి: ఇచ్ఛాపురం నియోజకవర్గం నుండి వరుసగా మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన బెందాళం అశోక్ను ఆయన క్యాంపు కార్యాలయం రామయ్య పుట్టుగాలో శుక్రవారం నియోజకవర్గ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల జాయింట్ కార్యదర్శి దక్కత.కృష్ణమూర్తి రెడ్డి ఆధ్వర్యంలో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోహరాఖాన్, చిరంజీవి, బరాటం రమేష్, వల్లభరావు, రామారావు, డాక్టర్ పూడి కిరణ్ కుమార్, ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్ యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు.